పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు సరికాదు

పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

విద్యానగర్, మార్చి 16: తెలుగు విశ్వవిద్యాలయానికి ప్రస్తుతం ఉన్న పొట్టి శ్రీరాములు పేరును మార్చుతూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం సరికాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు, గాంధేయ వాది, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని, అలాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందని మండిపడ్డారు. సురవరం ప్రతాపరెడ్డి అంటే తమకు గౌరవముందని, తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదని, కానీ పొట్టి శ్రీరాములు పేరు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్టీఆర్, కాసు బ్రహ్మానంద రెడ్డి, నీలం సంజీవరెడ్డి పేరిట ఉన్న పార్కులకు వాళ్ల పేర్లను తొలగించే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని పొట్టిశ్రీరాములు పేరును యథాతథంగా తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఆర్యవైశ్య సమాజానికి, దేశభక్తులందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు.

దేశం గర్వించేలా క్రీడల్లో రాణించాలి

క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- కేసీఆర్ హయాంలో క్రీడలకు ప్రాధాన్యం
- హుజూరాబాద్‌లో స్టేడియం కోసం మంజూరైన నిధులు ఆపిన కాంగ్రెస్ ప్రభుత్వం
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్ టౌన్, మార్చి 16: క్రీడాకారులు దేశం మొత్తం గర్వించేలా క్రీడల్లో రాణించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 8వ సీనియర్ రాష్ట్ర స్థాయి మెన్ హాకీ చాంపియన్ షిప్ పోటీల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌తో కలిసి జెండా ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు, క్రీడాకారులు అంటే తనకెంతో ఇష్టమని, గతంలో తాను కూడా ఇండియా టీంలో క్రికెట్ ఆడానని గుర్తు చేశారు. హుజూరాబాద్‌లో హాకీ ఆడి చాలామంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలో కూడా రాణించారని పేర్కొన్నారు. అలాగే హాకీలో దేశం తరపున ఆడి హుజూరాబాద్‌కు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగంగా హుజూరాబాద్‌లో మంచి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా.. 10 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేశారని గుర్తుచేశారు. హుజూరాబాద్‌లో అద్భుతమైన స్టేడియం నిర్మించాలనుకుని, పనులు మొదలయ్యే సమయానికి ఎన్నికలు వచ్చాయన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హుజూరాబాద్ స్టేడియాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాల్సి ఉండగా స్టేడియం కోసం వచ్చిన నిధులను ఆపి, ఇక్కడి క్రీడాకారులను అవమానపరిచిందన్నారు. హుజూరాబాద్ స్టేడియం కోసం గతంలో కేటాయించిన 10 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రాజేంద్ర ప్రసాద్, కరీంనగర్ హాకీ అసోసియేషన్ సెక్రటరీ సర్దార్ సురేందర్ సింగ్, స్టేట్ జాయింట్ సెక్రటరీ సర్దార్ కళ్యాణి సింగ్, హుజూరాబాద్ హాకీ క్లబ్ సెక్రటరీ ఉమామహేశ్వర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ హాకీ క్రీడాకారులు సమ్మయ్య, రవీందర్, చింత శ్రీనివాస్, నల్ల బాలరాజ్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ఆరెల్లి రమేశ్, శంకర్, సాయికృష్ణ, కరీంనగర్ జిల్లా జట్టు కోచ్ మాటూరి రాజేశ్, మేనేజర్ వినయ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే

వీణవంక, మార్చి 16: వల్భాపూర్ గ్రామ అభయాంజనేయస్వామి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో పలు శుభకార్యాలయాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు కామిడి శ్రీనివాస్‌రెడ్డి, కాంతాల సమ్మిరెడ్డి, పోరెడ్డి తిరుపతిరెడ్డి, చాడ రాజేందర్‌రెడ్డి, కామిడి శ్రీకాంత్‌రెడ్డి, నలుబాల రాజేశ్, మారముల్ల ప్రభు, జీడి వెంకటస్వామి, కనవేన తిరుపతి, జీడి సతీశ్ తదితరులున్నారు.

అంగట్లో అంగన్‌వాడీ కోడిగుడ్లు

రామడుగు మండల కేంద్రంలో కిరాణాషాప్‌లో కొనుగోలు చేసిన ఐసీడీఎస్ కోడిగుడ్డు

- చిన్నారుల కడుపుకొట్టి కిరాణాకొట్టులోకి

రామడుగు, మార్చి 16: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన కోడిగుడ్లు కిరాణా షాపుల్లోకి చేరుతున్నాయి. హోలీ సంబురాల్లో భాగంగా తలపై కొట్టేందుకు కొందరు యువకులు కోడిగుడ్లను కొనుగోలు చేయగా ఐసీడీఎస్‌లోగో కనిపించడంతో అవాక్కయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రామడుగు మండల కేంద్రంలో ఈ నెల 14న హోలీ సంబురాలు పురస్కరించుకొని కొందరు యువకులు స్థానిక కిరాణాషాపులో కోడిగుడ్లను కొనుగోలు చేశారు. ఈ క్రమంలో వాటిపై ఐసీడీఎస్ లోగో కనిపించడంతో యువకులు విస్మయం చెందారు. నిరుపేద చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కోడిగుడ్లను అందిస్తుండగా, చిన్నారుల కడుపుకొట్టి కిరాణాషాపుల్లో విక్రయించడం సరికాదంటూ యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండాల్సిన కోడిగుడ్లు కిరాణా షాపుల్లోకి చేరడంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ



గద్దపాకలో చంద్రయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం, మార్చి 16: మండలంలోని గద్దపాక గ్రామంలో ఇటీవల శనిగరపు చంద్రయ్య అనే వృద్ధుడు మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పరామర్శించారు. 'చంద్రయ్యకు కేసీఆర్ అంటే ఎంతో అభిమానం అని.., ఆయన తన పెద్ద కొడుకు లాంటి వాడు'.. అని తరచూ అనే వాడని, 'కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం ఎందరినో ఆదుకుందని'.. అంటుండేవాడని రసమయి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నూతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎనగందుల సుదర్శన్, తదితరులు ఉన్నారు.

వెల్ది గ్రామంలో..

మానకొండూర్ రూరల్, మార్చి 16: వెల్ది గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రుద్రవరం రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, గద్దపాక సింగిల్ విండో చైర్మన్ గుర్రాల తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పులికోట రమేశ్, మాజీ సర్పంచ్ గోపు విజయ్‌కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, మార్చి 16: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు, మానసికోల్లాసానికి దోహదపడుతాయని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో నిర్వహించిన యూపీఎల్ సీజన్-6 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ విజేత జట్టుకు రూ.8 వేలు, రన్నరప్‌కు రూ.5 వేల బహుమతి అందజేశారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల మధుసూదన్, కంకణాల విజేందర్ రెడ్డి, రామిడి సురేందర్, బొల్లాడి శ్రీనివాసరెడ్డి, ముక్కెర మల్లేశం, పాశం కుమార్, మామిడిపెల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మెడికవర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్ పబ్బ

ఎవరికైనా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం

- మెడికవర్ కార్డియాలజిస్టు అనీష్ పబ్బ

విద్యానగర్, మార్చి 16: గుండె జబ్బులు ఎవరికైనా రావొచ్చని.. అవి హఠాత్తుగా వచ్చేవి కావని... కేవలం నిర్లక్ష్యం కారణంగానే ఎక్కువ మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారని మెడికవర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్ పబ్బ తెలిపారు. ఆదివారం నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె జబ్బులు-చికిత్స అంశంపై అవగాహన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు వాకర్స్ అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ అనీష్ మాట్లాడుతూ.. ప్రతి రోజు వాకింగ్, వ్యాయామం చేస్తున్నామని భరోసాగా ఉండే పరిస్థితి లేదన్నారు. దూమపానం, మద్యపానం, ఫాస్ట్ ఫుడ్, నాన్ వెజ్ తీసుకోవడం, అధిక బీపీ, షుగర్ ఉన్న 35 ఏళ్ల పైబడిన వారు రిస్క్‌లో ఉన్నట్లేనని తెలిపారు. గుండె జబ్బు ఎవరికైనా వచ్చే ప్రమాదం ఉందని, రిస్క్‌ను తప్పించుకోవాలంటే లైఫ్ స్టైల్ మార్చుకొని, ఒత్తిడికి దూరంగా ఉండాలన్నారు. ఏడాదికోసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మెడికవర్ హాస్పిటల్‌లో ఎలాంటి ఎమర్జెన్సీ అయినా అది వారం, పండుగలతో సంబంధం లేకుండా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, అనస్థీషియా వైద్యులు డాక్టర్ వినయ్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, రేడియాలజిస్టు డాక్టర్ ఖాజామొయినొద్దీన్, ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ రుత్విక్, సూపరింటెండెంట్ డాక్టర్ రవిమల్లారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, ఆపరేషన్స్ మేనేజర్ సాయిచరణ్ పాల్గొన్నారు.

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ సమావేశం

మాట్లాడుతున్న వైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి

విద్యానగర్, మార్చి 16: కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మహాజనసభ రెవెన్యూ గార్డెన్‌లో ఆదివారం చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విలాస్‌రెడ్డి మాట్లాడారు. సమావేశంలో సభ్యులు పలు సూచనలు చేశారు. హుస్నాబాద్, చొప్పదండిలో బ్రాంచ్‌ల ఏర్పాటు, తదితర తీర్మానాలు ఆమోదించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మడుపుమోహన్, ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయికృష్ణ, ముద్దసాని క్రాంతి, రేగొండ సందీప్, మూల లక్ష్మీరవీందర్, ఏ విద్యాసాగర్, ఈ లక్ష్మణ్ రాజు, మహ్మద్ సమయుద్దిన్, మంగి రవీందర్, నాగుల సతీశ్, మార్కా రాజు, గంజి అంజయ్య, బ్యాంకు ముఖ్య నిర్వహణ అధికారి నునుగొండ శ్రీనివాస్, జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ ఎలుక సుధాకర్, సభ్యులు ముప్పిడి సునీల్, ఆది మల్లేశం, కల్యాణపు ఆగయ్య, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఫౌండేషన్ దాతృత్వం

వల్భాపూర్‌లో రాజయ్యకు కాన్సెంట్రేటర్‌ను అందించిన గుణసాగర్

వీణవంక, మార్చి 16: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆక్సీజన్ కాన్సెంట్రేటర్ అందించి దాతృత్వం చాటుకున్నారు. మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన రైతు నామని రాజయ్య అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, ఆక్సీజన్ కాన్సెంట్రేటర్ అవసరం పడడంతో కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించారు. ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకుడు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవతో ఆదివారం ఉదయం ఆక్సీజన్ కాన్సెంట్రేటర్‌ను రాజయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, సభ్యులు నామని విజేందర్, నామని రమేశ్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

కిసాన్ నగర్‌లో నిర్వహించిన వైద్యశిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న నిబ్బంది

కార్పొరేషన్/విద్యానగర్, మార్చి 16: నగరంలోని కిసాన్‌నగర్‌లో ఆదివారం మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ ఈఎన్‌టీ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి బృందం వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. ఈ శిబిరంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి మాట్లాడుతూ, ఎండల తీవ్రత పెరుగుతున్నందున, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ శిబిరంలో స్థానిక మాజీ కార్పొరేటర్ కూర తిరుపతి, దావులూరి మురళి, మాధవ సేవా సమితి కరీంనగర్ సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సభ్యులు నగనూరి చంద్రశేఖర్, బోయిని పురుషోత్తం పాల్గొన్నారు.

మేరు కుల సంఘం ఆధ్వర్యంలో..

తెలంగాణ చౌక్, మార్చి 16: కరీంనగర్ మేరు సంఘం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మేరు కుల సంఘం, మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం మేరు కులస్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కులస్తులందరికీ ఉచితంగా గుండె పరీక్షలు, షుగరు, థైరాయిడ్, కిడ్నీ, కీళ్లవాతానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి తగు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, మేరు కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు సోముల రమేశ్, ప్రధాన కార్యదర్శి ఓదెల రవీందర్, కనుకల శంకర్, మాడిశెట్టి బాలకృష్ణ, కిశోర్, కీర్తి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఖాదీ వస్త్రాలపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, మార్చి 16: ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీసు స్టేషన్ సమీపంలో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో ఈ నెల 31 వరకు ఖాదీ వస్త్రాలు 40 శాతం ప్రత్యేక తగ్గింపు ధరలకు లభిస్తాయని సంస్థ వైర్మన్ కే విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ వీ భిక్షపతి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఖాదీవస్త్రాలు కొనుగోలు చేసి నేత, వడుకు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు.

జనరిక్ మందుల ప్రచార పోస్టర్ విడుదల

చొప్పదండి, మార్చి 16: జనరిక్ మందులకు ప్రాచుర్యం కల్పించే ప్రచార ఉద్యమంలో భాగంగా మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో జనరిక్ మందుల గోడ పత్రికను ఆదివారం బీజేపీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో చొప్పదండి ప్రాథమిక రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపులో ప్రజలు తమకు అవసరమైన అన్ని రకాల మందులను 75శాతం తక్కువ ధరకు కొని లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దె నపల్లి రాజేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు వెల్మ బాపురెడ్డి, ఒంటెల గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నేడు నగరంలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మార్చి 16: నగరంలోని 11కేవీ గౌతమీ నగర్ ఫీడర్‌లో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభిస్తున్నందున సోమవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10నుంచి 11గంటల వరకు కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు, మహాలక్ష్మీ నగర్, వినాయక నగర్, గిద్దెపెరుమాండ్ల ఏరియా, భవానీ నగర్, గౌతమీ నగర్, హనుమాన్ నగర్, ప్రొఫెసర్ నగర్, తిరుమల్ నగర్, కోతిరాంపూర్ ఏరియాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే సీపీఎం పోరుబాట

జగిత్యాల, మార్చి 16: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం రేవంత్ రెడ్డి సర్కారుపై పోరుబాట చేపట్టనున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటి సారిగా జగిత్యాలకు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఆయన బస్టాండ్ చౌరస్తా నుంచి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో హామీలు అమలు జరిగేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలన్నారు. హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

తిమ్మాపూర్, మార్చి 16: నల్లగొండలోని శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి రథోత్సవాన్ని ఆలయ అర్చకులు, బాధ్యులు ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి గర్భగుడిలో ఉన్న స్వామివారిని రథంపై ఊరేగించారు. ఆలయం ముందు రథంపై సోమవారం సాయంత్రం వరకు స్వామి వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆదివారం సాయంత్రం నుంచే భక్తులు భారీ స్థాయిలో చేరుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బండారుపల్లి లక్ష్మణ్ తెలిపారు. కాగా, ఆదివారం ఉదయం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. మండల బీజేపీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు.

పన్నులు చెల్లించని వారిపై చట్టపరంగా చర్యలు

క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆస్తి పన్ను వసూలు చేస్తున్న కమిషనర్

కార్పొరేషన్, మార్చి 16: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నులు చెల్లించని వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ స్పష్టం చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం పర్యటించి పన్నుల వసూళ్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నుల చెల్లింపుల గడువు ముగుస్తున్నందున మొండి బకాయిదారులపై మున్సిపల్ చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. షాపులకు తాళాలు వేయడంతో పాటు నివాస గృహాలకు నల్లా కనెక్షన్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. బిగ్ డీఫాల్టర్స్ లిస్టును పేర్లతో సహా డివిజన్లలో పబ్లిష్ చేయాలన్నారు. పన్నులు చెల్లించని వారిపై నగరపాలక సంస్థ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, ఇన్‌చార్జి ఆర్వో కలీమల్లా ఖాన్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

శంకరపట్నం, మార్చి 16: బీసీలు రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ ఆజాదీ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ బీసీల స్వయం ఉపాధికి రూ.3 లక్షల వరకు కార్పొరేషన్ రుణాలు అందిస్తున్నదని తెలిపారు. రుణాల కోసం ఏప్రిల్ 5లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆర్థిక స్వావలంబనకు ఉపకరించే ఈ పథకాన్ని బీసీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శుభకార్యానికి హాజరైన వీర్ల

రామడుగు, మార్చి16 : షానగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం గంగాధర మండలం సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరబూజ తిరుపతిగౌడ్ సోదరుడు రవీందర్ కూతురు అనూష-భరత్ వివాహ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, నాయకుడు కరబూజ తిరుపతిగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు.



వధూవరులతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు.. దళితుల సంక్షేమానికే వినియోగించాలి

పెగడపల్లి, మార్చి 16: ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళిత సంక్షేమ పథకాలకే వినియోగించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెగడపల్లిలో ఆదివారం డీహెచ్‌పీఎస్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చారని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, అర్హులైన దళితులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా అధ్యక్షుడు మణుగూరు హనుమంతు, నాయకులు ప్రవీణ్, రామిల్ల రాంబాబు, మంథని రాజు, నర్సయ్య పాల్గొన్నారు.

పడకేసిన 'పశు బీమా'

- పాడి రైతుకు కరువైన ధీమా

లంబాడిపల్లిలో ఫామ్‌లో ఉన్న పశువులు

చిగురు